TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 142 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.16.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## ముగిసిన ప్రచారం




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కన్కల్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి ఓటర్లకు ఇత్తడి బిందెలు పంచుతుండగా ప్రత్యర్థులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. రంగారెడ్డి జిల్లా ఎక్లాస్‌ఖాన్ పేటలో సర్పంచ్ అభ్యర్థి అర్ధరాత్రి ఓటర్లకు డబ్బులు పంచుతుంటే అడ్డుకున్న గ్రామస్తులపై దాడికి పాల్పడ్డారు. దాంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి అరెస్ట్ చేశారు. ఇక ఖమ్మం జిల్లాలో ఓ సర్పంచ్ అభ్యర్థి ఏకంగా ప్రత్యర్థి గుర్తు ఉన్న బ్యాలెట్ పేపర్‌కు క్షుద్ర పూజలు చేయడం సంచలనంగా మారింది. ఇవి మొదటి, రెండో దశ సర్పంచ్ ఎన్నికల్లో మచ్చుకు కొన్ని మాత్రమే. ఇక చివరి దశ పంచాయతీ ప్రచారం ముగిసిన వేళ ఎన్నికలు జరగనున్న పల్లెల్లో అభ్యర్థులు సర్వశక్తులు ఒడ్డుతున్నారు.

ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా ఇంటింటి ప్రచారం చేస్తూ మద్యం, చికెన్, మటన్, నగదు పంపిణీకి ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. ఓట్ల కోసం వాయిస్ మెసేజ్‌లు, ఫోన్‌పే ద్వారా నగదు పంపిణీ జరుగుతోంది. కుల సంఘాలు, మహిళా సంఘాల వారీగా తాయిలాలు, హామీలు ఇస్తూ మద్దతు కూడగడుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటు తమకే పడాలనే లక్ష్యంతో అభ్యర్థులు రాత్రీ పగలూ తేడా లేకుండా శ్రమిస్తున్నారు. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ధన ప్రవాహం జోరుగా సాగుతోందని తెలుస్తోంది. పలు మేజర్ గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ పదవికి పోటీ చేసిన అభ్యర్థులు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. డబ్బు మాత్రమే కాకుండా వెండి, బంగారు ఆభరణాలు, గృహోపకరణాలు కూడా పంపిణీ చేస్తున్నట్టు తెలుస్తోంది. కొన్ని గ్రామాల్లో మహిళా ఓటర్లకు వెండి గ్లాసులు, చిన్న చిన్న బంగారు నగలను కూడా పంపిణీ చేస్తున్నట్టు సమాచారం.

ఒక్క ఓటు కూడా పక్కదారి పట్టకుండా డబ్బులు, ఇతర తాయిలాలు అందిస్తూ దేవుళ్లు, కుటుంబ సభ్యులపై ఒట్టేయించు కుంటున్నారు. ప్రత్యర్థుల ప్రచార శైలిని ఎప్పటికప్పుడు గమనిస్తూ వారికి దీటుగా ఓట్లు రాబట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. మరి కొంత మంది ఓ అడుగు ముందుకేసి కొత్త తరహా హామీలు ఇస్తున్నారు. తమను గెలిపిస్తే కేబుల్ కనెక్షన్ ఫ్రీ అని ఒకరంటే, పెండ్లిండ్లకు బ్యాండ్ ఉచితంగా వాయిస్తానని మరొకరు ఓటర్లను మభ్య పెడుతున్నారు. ఇలా తాము చేసే వృత్తులు, వ్యాపారాలను ఉచితంగా అందిస్తామని అలవి గాని హామీలు ఇస్తున్నారు.

ఇదంతా నోటి మాటతో కాదు వాల్ పోస్టర్లు, వీడియో, ఆడియో సందేశాలు, సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఆరు నూరైనా%ొ%నూరు ఆరైనా ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో అభ్యర్థులు విచ్చలవిడిగా ఖర్చు చేయడంతో పాటు హామీలను గుప్పిస్తున్నారు.

నోటీసులతోనే సరి పెడుతున్న ఎన్నికల సంఘం

సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికల్లో డబ్బు, మద్యం, బలవంతపు ఏకగ్రీవాలు, వేలం పాటలు, ఇతర తాయిలాలపై వస్తున్న ఫిర్యాదులు, సోషల్ మీడియా పోస్టులపై రాష్ట్ర ఎన్నికల సంఘం సీరియస్‌గా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు నుంచి ఓటర్లను ప్రలోభ పెట్టేవరకు టీయాప్, టోల్‌ఫ్రీ నెంబర్‌కు ప్రతి రోజు వేల సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయి. వాటన్నింటిపై ఎన్నికల సంఘం నామమాత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2023 శాసన సభ ఎన్నికల సమయంలో రూ.724 కోట్ల విలువ చేసే డబ్బు, మద్యం, మత్తు పదార్థాలు పట్టుబడ్డాయి. అయితే ఈ పంచాయతీ ఎన్నికల్లో అంతకంటే ఎక్కువగా మద్యం, డబ్బు ఏరులై పారుతున్నా పట్టించుకోవడం లేదనే ఆపవాదును ఎన్నికల సంఘం మూటగట్టుకుంటోంది.

## 2029 ఎన్నికల్లో పోటీ



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో 2029 ఎన్నికల్లో తాము పోటీచేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. సామాజిక తెలంగాణనే తమ ధ్యేయమని మరోమారు స్పష్టం చేశారు. తెలంగాణ సాధికారిత సాధించాలంటే మెరుగైన, నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం ప్రజలకు అందాలని నొక్కిచెప్పారు. సోమవారం ఎక్స్‌వేదికగా 'ఆస్క్ కవిత' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నెటిజన్లు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానాలిచ్చారు. యువత, మహిళలు నచ్చిన రంగాల్లో రాణించాలన్నారు. వారికి రాజకీయాలు అవకాశాలు కల్పించాలనీ, ఆ దిశగా తాము కృషి చేస్తామని హామీనిచ్చారు. ప్రజలు సూచించిన పేరునే పార్టీకి పెడుతామని తెలిపారు. తెలంగాణలో తల్లితండ్రులు పిల్లల చదువుకోసం ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టకుండా ఉండే రోజులు రావాలని ఆకాంక్షించారు. యువతకు ఉద్యోగాలు కల్పించటంతో పాటు భద్రత కల్పించడం తన ప్రథమ ప్రాధాన్యమని చెప్పారు. విస్తరణలో భాగంగా త్వరలోనే జాగృతి సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. తమ జాగృతి కమిటీల్లో అన్ని సామాజిక తరగతులకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. రేవంత్ పాలన ఎలా ఉందన్న నెటిజన్ల ప్రశ్నకు స్పందిస్తూ..ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో కాంగ్రెస్ అట్టర్ ప్లాప్ అయ్యిందని విమర్శించారు. అందుకే ప్రజల్లో కాంగ్రెస్ పాలనపై అసంతృప్తి క్రమంగా పెరుగుతున్నదన్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవటంతో లక్షలాది మంది విద్యార్థులు చదువులకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఆడపిల్లల చదువుకు మరణశాసనంగా మారిందన్నారు. రైతు ఆత్మహత్యలు పెరిగిపోతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఫార్మా సిటీ కోసం తీసుకున్న భూముల్లో ఫ్యూచర్ సిటీ అంటూ హడావుడి చేయటాన్ని తప్పుబట్టారు. ఫార్మాసిటీ రైతులకు మద్దతుగా పోరాటం చేస్తామని ప్రకటించారు. హెచ్‌ఎంఎస్‌తో కలిసి సింగరేణి కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వం పై పోరాటం చేస్తామన్నారు. హైదరాబాద్‌లో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవటం సరిగాదని తెలిపారు. వెస్ట్‌సిటీపై పెట్టిన శ్రద్ధను ఈస్ట్‌సిటీ అభివృద్ధిపైనా చూపాలని సూచించారు. రామ్ చరణ్ గురించి ఒక్క మాటలో చెప్పాలని అడగగా%ొ%చాలా హంబుల్‌గా ఉండే వ్యక్తి అనీ, మంచి డ్యాన్సర్ అని కొనియాడారు.

అయితే, తాను చిరంజీవి అభిమానిని అని స్పష్టం చేశారు. చిన్నప్పుడు ఎర్రమంజిల్‌లో గడిపిన క్షణాలు తనకు చాలా సంతోషానిచ్చాయన్నారు. సోమవారం ట్విట్టర్ (ఎక్స్) పాలిటిక్స్ విభాగంలో ఈ ఇంటరాక్షన్ నంబర్‌వన్‌గా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## 'ఉపాధి'కి ఉరి




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గ్రామీణ భారతంలో ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైం. అనేక పోరాటాల ఫలితంగా 2005లో యూపీఏ మొదటి ప్రభుత్వ హయాంలో వామపక్షాల మద్దతుతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం(నరేగా)ను పార్లమెంట్ ఆమోంచిం. దీనితో గ్రామీణ పేదలకు ఏడాదిలో వందరోజుల పనిని కల్పించే బాధ్యతను కేంద్రప్రభుత్వం తీసుకుంది. అయితే 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక క్రమేణా ఈ చట్టానికి తూట్లు పొడవటం మొదలు పెట్టింది. నిధుల్ని గణనీయంగా తగ్గించడంతో పాటు ఈ చట్టం ద్వారా ఉపాధి పొందుతున్న గ్రామీణ కూలీల సంఖ్యను తగ్గించేందుకు రకరకాల నిబంధనల్ని అమల్లోకి తెచ్చింది. తాజాగా ఉపాధి హామీ సచట్టాన్ని కేంద్ర ప్రభుత్వ దయాదాక్షిణ్యాలతో నడిచే 'పథకం' (స్కీం)గా మార్పు చేసిం. పనిదినాలను వంద రోజుల నుంచి 125 రోజులకు పెంచుతున్నామని ప్రకటించింది. కానీ స్కీంగా మారిన తర్వాత కేంద్రం కేటాయించిన నిధుల మేరకే పనుల్ని చేపట్టాలి తప్ప, గ్రామీణ అవసరాల రీత్యా అదనపు పనులు చేయడానికి వీల్లేకుండా నిబంధనల్ని రూపొంంచింది. 2005 చట్టం ప్రకారం ఉపాధి హామీ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ యంత్రాలను వినియోగించకూడదు. కానీ మోడీ ప్రభుత్వం ఇప్పుడు యంత్రాల వినియోగానికి అనుమతులు ఇస్తూ నిర్ణయం తీసుకురుంది. ఫలితంగా కాంట్రాక్టర్ల ద్వారా యంత్రాలతో పనులు చేయించి, కూలీలకు ఉపాధి లేకుండా చేసి, క్రమంగా 'ఉపాధి హామీని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా కేంద్రప్రభుత్వం వ్యవహరిస్తున్న. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఏ) పేరును కూడా పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజన (పీబీజీఆర్‌వై)గా మార్చిం. కేవలం పేరు మాత్రమే మార్చారని భావిస్తున్న తరుణంలో కేంద్రం చేస్తున్న అసలు మోసం వెల్లడైం. తాజాగా 'వికసిత్ భారత్ %-% గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' (వీబీ-జీ రామ్‌జీ) పేరుతో మొత్తం చట్టాన్నే, స్కీంగా మార్చేశారు. దీన్ని ప్రస్తుత పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదం తెచ్చుకొనేందుకు మోడీ సర్కార్ ప్రయత్నిస్తున్న. ఈ చర్యను కాంగ్రెస్ సహా కమ్యూనిస్టులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కేంద్రంపై ఐక్యపోరాటాంకి సిద్ధమవుతున్నారు. ఉపాధి హామీ చట్టాన్ని అలాగే కొనసాగించాలనీ, దాన్ని స్కీంగా మార్చడాన్ని సహించే లేదని తేల్చిచెప్తున్నారు.

కేంద్రం కొత్త పేరుతో తెచ్చిన ఈ స్కీంలో రాష్ట్రాలపై అదనపు భారాలు వేసేలా నిబంధనల్ని రూపొందించారు. కేంద్రం మంజూరు చేసిన నిర్ణీత మొత్తం ఖర్చయిపోతే, ఆ తర్వాతి పనులకు, కూలీల పనిదినాలకు రాష్ట్ర ప్రభుత్వాలే సొమ్మును చెల్లించాలని మెలిక పెట్టారు. దీంవల్ల ఉపాధి హామీ చట్టం పూర్తిగా నిర్వీర్యం అవుతుందని వ్యవసాయకార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలో ఇప్పటికే తగ్గిన పనిదినాలు

తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం ఏటా నిధుల్లో భారీ కోత విధిస్తున్నది. గత ఏడాది రాష్ట్రంలో 12.5 కోట్ల పని దినాలు కల్పించగా, ఈ ఏడా కేవలం 7.5 కోట్ల పని దినాలకే పరిమితమైం. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం, వలసలను తగ్గించడం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడం వంటి గొప్ప లక్ష్యాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ఈ చారిత్రక చట్టాన్ని అమల్లోకి తెచ్చిం. కేంద్ర ప్రభుత్వం గతంలో వంద శాతం నిధులు వెచ్చిస్తూ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసింది. మోడీ సర్కార్ తాజా నిర్ణయం వల్ల కేంద్రం వాటా 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గి, రాష్ట్రాలపై 10 శాతం ఉన్న ఆర్థిక భారం 40 శాతాంకి పెరుగుతుంది. ఈ చర్య రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుంధి.

చట్టం - పథకమైతే

చట్టం కాస్తా పథకంగా మారితే..ఉపాధి హక్కును హరించినట్టే. పథకం అనేది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుంది. ఇప్పటి వరకూ గ్రామీణ పేదలు అనుభవిస్తున్న ఉపాధిహామీ చట్టం ద్వారా కల్పించిన హక్కు రద్దవుతుంది. దేశంలో వ్యవసాయ సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో ఏడాలో కనీసం 200 రోజులు పని కల్పించాలనీ, అలాగే రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని వ్యవసాయ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. కానీ మోడీ ప్రభుత్వం ఇప్పుడు అసలుక్కే ఎసరు తెచ్చే నిర్ణయాలు తీసుకుంటున్న. కేంద్రం కేవలం భూస్వాములు, పెత్తందార్ల ఒత్తిళ్లకు తలొగ్గి ఈ తరహా నిర్ణయాలు తీసుకుంటున్నదనే విమర్శలు వస్తున్నాయి.

బిల్లు ప్రతుల్ని తగులబెట్టండి నేటి నుంచి దేశవ్యాప్త ఆందోళనలు బి వెంకట్, ప్రధాన కార్యదర్శి, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి పాతరేసి, 197/2025 పేరుతో కొత్త బిల్లు తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఈ బిల్లు అమల్లోకి వస్తే వ్యవసాయ కార్మికులు తీవ్రంగా నష్టపోతారు. పాతచట్టాన్ని ఎందుకు రద్దు చేస్తున్నారో కేంద్రం వివరణ ఇవ్వాలి. గతంలో 100 రోజులు ఉన్న పనిని, ఇప్పుడు 125 రోజులకు పెంచుతున్నామనే ముసుగు తొడిగి, మొత్తానికే ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. ఇప్పుడున్న చట్టం ప్రకారం గ్రామీణంలో పేదలు కోరిన 15 రోజుల్లో ఉపాధి పనిని కల్పించాలి. లేకుంటే నిరుద్యోగభృతి ఇవ్వాల్సి ఉంటుందని. ఇలాంటివన్నీ కొత్త పథకంద్వారా తొలగించే చర్యలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతోంది. దీన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం నుంచి దేశవ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు నిర్వహించి, బిల్లు ప్రతులను దగ్ధం చేయాలని పిలుపునిస్తున్నాం.

ఉపాధి హామీని చంపే కుట్ర- మంత్రి సీతక్క

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని చంపే కుట్రకు కేంద్రం తెరలేపింది. ఆ చట్టం పేరునే కాకుండా, అమలు విధానాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. కేంద్ర విధానం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉంది. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును "వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) :వీబీ-జీ రామ్‌జీ"గా మార్చే బిల్లును కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. గతంలో వంద శాతం నిధులు వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేసిన కేంద్రం ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయం. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇ ప్రజాసంక్షేమ బాధ్యతల నుంచి కేంద్రం తప్పించుకునే ప్రయత్నం చేయడమే. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏ సంవత్సరంలోనూ 42 రోజులకన్నా ఎక్కువ పనినాలు కల్పించలేదు.

## సీడ్‌బిల్లు తీసుకొచ్చేందుకు కసరత్తు



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: తెలంగాణలో సీడ్‌బిల్లు తీసుకొచ్చేందుకు కసరత్తు పూర్తిచేశామనీ, ఆ ఫైల్ మంత్రి వద్ద పెండింగ్‌లో ఉందని రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి తెలిపారు. విత్తనమనేది చాలా ముఖ్యమైన అంశమనీ, దానిపై రాష్ట్రాలకు కొన్ని హక్కులు కల్పించేలా ముసాయిదా చట్టంలో మార్పులు చేయాలని కేంద్రానికి సూచించారు. విత్తన రైతులకు నష్టాలు వస్తున్నాయనీ, కంపెనీలు మాత్రం లాభాలు పొందుతున్నాయని చెప్పారు. సోమవారం రైతు కమిషన్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర విత్తన చట్టం-2025 ముసాయిదాలో అనేక లోపాలున్నాయని ఎత్తిచూపారు. 1994 నుంచి విదేశీ కంపెనీలు రాష్ట్రంలోకి ప్రవేశించాయనీ, కల్తీ, నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని 2004లో అప్పటి ప్రభుత్వం తేల్చిచెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. కల్తీ విత్తనాలను కొన్ని కంపెనీలు బ్రాండ్ వేసుకొని అమ్మటాన్ని తప్పుబట్టారు. 40 శాతం విత్తనాలు తెలంగాణలోనే సాగవుతున్నాయని చెప్పారు. ములుగు జిల్లాలో మొక్కజొన్న విత్తనాలు సాగు చేసిన రైతులు కొందరు చనిపోయారనీ, చాలామంది మంచాన పడ్డారని తెలిపారు. పశువులు కూడా మృత్యువాతపడ్డాయన్నారు. రైతులకు కమిషన్ ఆధ్వర్యంలో ములుగు విత్తన రైతులకు మల్టీనేషనల్ కంపెనీల నుంచి రూ.4 కోట్ల పరిహారం ఇప్పించామని తెలిపారు. దేశ చరిత్రలో రైతులకు నష్టపరిహారం ఇప్పించడం ఇదే తొలిసారని చెప్పారు. నాసిరకం విత్తనాలను అరికట్టేందుకు విత్తన ముసాయిదా చట్టంలో మార్పులు చేయాలని కేంద్రానికి సూచించారు. వ్యవసాయరంగం రాష్ట్ర పరిధిలో ఉన్న నేపథ్యంలో కొత్త చట్టంలో రాష్ట్రాలకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. విదేశాల నుంచి దిగుమతి అయిన గోధుమల్లో వయ్యారి భామ, మరికొన్ని విత్తనాల్లో సర్కారీ తుమ్మ వచ్చాయనీ, వాటిద్వారా రాష్ట్రమంతా ఆ మొక్కలు వ్యాపించాయని ఎత్తిచూపారు. అందుకే విత్తనాల సర్టిఫికేషన్‌లో కఠిన నిబంధనలను పెట్టాలని సూచించారు. రైతు కమిషన్ సభ్యులు భవానీ రెడ్డి మాట్లాడుతూ%ొ%కేంద్రం తెచ్చిన విత్తన ముసాయిదా చట్టం రైతులకు నష్టం చేసేలా ఉందని విమర్శించారు. మూల విత్తనం వద్దే రైతు మోసపోతున్నాడని తెలిపారు. కల్తీవిత్తనాలను అరికట్టడానికి కంపెనీలను నియంత్రించాలన్నారు. ఉత్పత్తి, ధర, క్వాలిటీ కంట్రోల్ విషయంలో స్పష్టత ఉండాలని కేంద్రానికి సూచించారు. రైతు విత్తనం నాటిన తర్వాత మొలకెత్తని పక్షంలో విత్తన కంపెనీలపై చర్యలు ఉండేలా చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు.

# వందశాతం పోలింగ్ నమోదు లక్ష్యం : జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మూడవ విడత గ్రామపంచాయితీ ఎన్నికల్లో వందశాతం పోలింగ్ నమోదు లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా మూడవ విడత గ్రామపంచాయితీ ఎన్నికల పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, పోలింగ్, కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బోథ్, సోనాల, బజార్హత్నూర్, నేరడిగొండ, గుడిహత్నూర్, తలమడుగు మండలాల్లోని గ్రామాల్లో వందశాతం పోలింగ్ సాధించేందుకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. ఓటర్ స్లిప్‌లతో పాటు 18 రకాల ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఓటర్ స్లిప్‌ల పంపిణీ వందశాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. వార్డు వారీగా ఎలక్టోరల్ జాబితాను బిఎల్‌ఓల వద్ద ఉంచాలని, సహాయక కేంద్రాల ద్వారా ఓటర్లకు పోలింగ్ కేంద్రం, వార్డు, సీరియల్ నంబర్ వివరాలు అందించాలని తెలిపారు. వయోవృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్‌చైర్లు, అవసరమైన ఆటో సదుపాయాలు కల్పించాలని సూచించారు. సమస్యాత్మక గ్రామపంచాయితీలపై ప్రత్యేక దృష్టి సారించి తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ సామాగ్రిని రిటర్నింగ్, ప్రెసిడింగ్ అధికారులు పూర్తిగా పరిశీలించుకుని పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలని, పోలింగ్ నమోదు వివరాలను నిర్ణీత సమయంలో టి-పోల్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. సిబ్బందికి భోజనం, మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆదేశించారు. ఈ గూగుల్ మీట్‌లో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డిపిఓ రమేష్, ఆర్డీఓ స్రవంతి, డిఎల్పీవో ఫణిందర్, మాస్టర్ ట్రైనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, జోనల్, సెక్టర్, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మావల సర్పంచ్ గా ధర్మపురి చంద్రశేఖర్

**కష్టపడి నిరంతరం ప్రజల్లో ఉండే శేఖర్ ను, కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించిన ఓటర్లందరికి ధన్యవాదాలు..**

**-తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



బోరంచు శ్రీకాంత్ రెడ్డిని సన్మానిస్తున్న మావల గ్రామ ప్రజలు






: మావల గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయ ఆనందంలో బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి : మావల గ్రామపంచాయితీ సర్పంచ్ గా ధర్మపురి చంద్రశేఖర్, వార్డు మెంబర్లు గా గెలవడంపై సంబరాలు అంబరాన్ని అంటాయి. రెండవ విడత ఎన్నికల్లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో జరిగిన ఎన్నికల్లో 136 ఓట్లతో ధర్మపురి చంద్రశేఖర్ , ఉప సర్పంచ్ కొత్తపెల్లి స్వప్న అడెల్లు లు గెలుపొందిన సందర్భంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో గెలుపొందిన వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా కార్యకర్తగా, మావల మండల అధ్యక్షుడిగా ధర్మపురి చంద్రశేఖర్ ఎల్లప్పుడూ ప్రజల కోసం పనిచేసాడని గుర్తు చేసారు. ప్రభుత్వం పక్షాన అభివృద్ధి కార్యక్రమాలు జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు

# మూడవ విడత ఎన్నికల విధులు నిర్వహించే అధికారుల రాండమైజేషన్ పూర్తి.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో పకడ్బందీగా సాగిన రాండమైజేషన్ ప్రక్రియ.





వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం సాయంత్రం ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. మూడవ విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు రాండమైజేషన్ మండలాల వారిగా నిర్వహించారు. ఈ రాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. రాండమైజేషన్ ప్రక్రియ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాల్లో ఎన్నికల విధులు నిర్వహించేందుకు సరిపడినంత మంది ఆర్వో, ఓఆర్వోలను నియమించనున్నారు. ఎన్నికల నిర్వహణకు సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అవసరానికి 20 శాతం అదనంగా అధికారులను నియమించుకున్నట్లు పేర్కొన్నారు. దీనిద్వారా ఎన్నికల నిర్వహణలో అధికారుల కొరత తలెత్తకుండా ఉంటుందని అన్నారు. అధికారులతో మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి రెండు దశలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా పూర్తి చేశామని, మూడవ దశ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. మూడవ దశ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈ రాండమైజేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, డిఈఓ భోజన్న, జెడ్పి సీఈఓ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పల్లకి సేవలో ఎల్టి మహేందర్ రెడ్డి



పల్లకి సేవలో మహేందర్ రెడ్డి దృశ్యం



పల్లవి సేవలో పాల్గొన్న ప్రజలు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో బాగంగా అనుకుంట శివ మార్కండేయ మందిరం నుండి పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. ఇందులో ఆలయ అర్చకులు నరేష్ పంతులు మాజీ,కౌన్సిలర్ శ్రీనివాస్ మరియ గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు వెంకటేష్, రాజుల శంకర్,రాజు, ప్రమోద్,స్వామి,విశాల్,ప్రశాంత్, శంకర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి.

**నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ పిలుపు**



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దృశ్యం



సర్పంచ్ అభ్యర్థుల గెలుపు పై సమాలోచన జరుపుతున్న అదృశ్యం



సర్పంచ్ అభ్యర్థులతో

నిర్మల్ జిల్లా ముధోల్ డిసెంబర్ 15 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గం లోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బల పరుస్తున్న సర్పంచ్ అభ్యర్థుల మూడో విడత ఎలక్షన్ ప్రచారంలో పాల్గొన్న నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటిల్, ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కృష్ణ వేణి , ఏఎంసీ చైర్మన్ ఆనంద్ రావు పటిల్,, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండీ ఫరూక్ అహ్మద్ .జిల్లా యువజన కాంగ్రెస్ ఆక్టివిటీస్ సమరసింహ రెడ్డి, మాజీ ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్, మాజీ ex వైస్ ఎంపీపీ యాజాజ్ ఉద్దీన్‌లి పాల్గొన్నారు

# సర్పంచ్లను సన్మానించిన ఎమ్మెల్యే రామారావు పటేల్



నూతన సర్పంచులకు అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా ముధోల్ డిసెంబర్ 15 అమృత్ తెలంగాణ ముధోల్ ముధోల్ నియోజకవర్గ కుంటాల,లోకేశ్వరం, మండలాల్లోని వివిధ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైనటువంటి భారతీయ జనతాపార్టీ సర్పంచ్ లు, మరియు వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు కలిసి స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. నూతనంగా ఎన్నికైనా సర్పంచ్ లను వార్డు సభ్యులను సన్మానం చేసి శుభాకాంక్షలు తెలుపుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలను అభివృద్ధి చేయాలని వీటికి సంబంధించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం, మరియు కేంద్ర ప్రభుత్వం, నుండి నిధులను సమకూర్చి గ్రామాల అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇవ్వడం జరిగింది

# మరోసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దుతా.....

**సర్పంచ్ అభ్యర్థి డాక్టర్ రాజు ఉంగరం గుర్తుకే మీ ఓటు వేసి ఆశీర్వదించండి ,......**



కథగాం సర్పంచ్ అభ్యర్థి డాక్టర్ రాజు

నిర్మల్ జిల్లా బైంసా డిసెంబర్ 15 అమృత్ తెలంగాణ బైంసా మండలంలోని కాత్ గాం గ్రామపంచాయితీలో లో ఇంటింటి ప్రచారం లో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాజా మాజీ సర్పంచ్ డాక్టర్ రాజు, మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ లేని విధంగా గ్రామపంచాయతీ నీ నిర్మించడం జరిగిందని అదేవిధంగా సిసి రోడ్లు డ్రైనేజీలను నిర్మించడం జరిగిందని మిగిలి ఉన్న గ్రామ అభివృద్ధి పనులను నెరవేరుస్తానని ముఖ్యంగా బైంసా నుండి ఎడ్ బిడ్ వరకు తార్రోడు నిర్మాణం కొరకు పోరాడుతానని గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అన్ని రకాల ప్రభుత్వ స్కీంలను అందిస్తానని గ్రామాన్ని అభివృద్ధి చేయడం తన వల్లనే సాధ్యమవుతుందని మీయొక్క అమూల్యమైన ఓటును (ఉంగరం) గుర్తుకు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్న ..

# అధైర్య పడొద్దు.. భవిష్యత్ మనదే: భాస్కర్ రావు



మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపు చివరి అంచు వరకు పోరాడిన గులాబీ సైనికులు అధైర్య పడవద్దు అని, భవిష్యత్తు మనదేనని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మిర్యాలగూడ నియోజవర్గంలో గెలుపొందిన బి ఆర్ఎస్ సర్పంచ్లను సోమవారం ఆ పార్టీ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల గుండెల్లో గులాబీ జెండాకీ ప్రత్యేక స్థానం, అభిమానం ఉ ందనడానికి గెలిచిన మన పార్టీ సర్పంచులు, వార్డుసభ్యులే నిదర్శనం అని చెప్పొచ్చునన్నారు. 119 గ్రామపంచాయతీలకు గాను 36 గ్రామపంచాయతీలను సొంతం చేసుకున్నాం, ఒక 4 గ్రామపంచాయతిలు “టాస్” లో కోల్పోయాం అని చెప్పారు. ఇంకా 28 గ్రామపంచాయతీలలో మన పార్టీ బలపరిచిన అభ్యర్థులు 20 లోపు ఓట్ల తేడాతో ఓడిపోయారు, అలాగే 70 ఓట్ల లోపు అభ్యర్థులు 18 గ్రామ పంచాయతీలు కోల్పోయాం. అయినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరాశ నిస్పృహలకు లోను కావద్దు అన్నారు. ఎన్నికలంటేనే గెలుపోటములు సహజం.కానీ ఫలితాల నుంచి విశ్లేషణలతో పాఠం నేర్చుకొని.. మళ్లీ కొత్త పోరాటానికి సిద్ధం కావడం యోధుల లక్షణం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ బి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, కుందూరు వీర కోటిరెడ్డి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ లను సన్మానించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి.



జగిత్యాల రూరల్ అమృత్ తెలంగాణ డిసెంబర్ 15: జగిత్యాల మండలం జాబితాపూర్ గ్రామ మహేష్ సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు,సర్పంచ్ గా ఎన్నికైన మహేష్ కు శుభాకాంక్షలు తెలిపారు, మహేష్, వార్డు మెంబర్స్ గ్రామ నాయకులను మాజీ మంత్రి జీవన్ రెడ్డి సన్మానించారు.



జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామ చందు తల్లి పిట్ట పద్మ ఉప సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిశారు ఉప సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా చందును శుభాకాంక్షలు తెలిపారు చందు, వార్డు మెంబర్స్ గ్రామ నాయకులను మాజీ మంత్రి జీవన్ రెడ్డి,సన్మానించారు.

## వేంపేట్ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కు ఘన సన్మానం.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 15: ఇటీవల జరిగిన మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన గోరు మంతుల ప్రవీణ్ కుమార్ ను మెట్ పల్లి పట్టణ ఇందిరానగర్ మాల సంఘం తరుపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పదవులు ఇంకా ఎన్నో పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గద్దల బాలరాజు,బత్తుల లక్ష్మణ్, గోరు మంతుల మారుతి, సోమిడి రాజయ్య,పొట్ట ప్రసాద్,సోమిడి ప్రదీప్, జంగం విజయ్ కుమార్, మద్దెల నితిన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గోధూరు వాసికి డాక్టరేట్ అవార్డు.




అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 15బీ ఇబ్రహీంపట్నం మండలంలోని గోధుర్ గ్రామానికి చెందిన బూరం సంజీవ్ సీనియర్ జర్నలిస్టుకు టోలాస మెక్సికో (అమెరికా) యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డు నుఈనెల 14వ తేదీన ఔరంగాబాద్ లో ప్రధానం చేయడం జరిగింది .బూరం సంజీవ్ గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగుతూ ప్రజా సమస్యలపై అనేక కథనాలు రాసినందుకు గౌరవ డాక్టరేట్ అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం బూరం సంజీవ్ టీ యు డబ్ల్యు జే (ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ రావడానికి కృషి చేసిన యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ కాయితి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్,మెట్టు దాస్,తదితరులు పాల్గొన్నారు.

## పిప్పల్ కోటి గ్రామ పంచాయతీ నూతన దాసరి రమేష్ సర్పంచ్ ని సన్మానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నేరడిగొండ లోని క్యాంప్ కార్యాలయంలో భీంపూర్ మండలంలోని (పిప్పల్ కోటి ఆర్లీ)నూతనగ్రామసర్పంచ్ దాసరీ రమేష్, కామాని అశోక్,గారిని శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు

## నూతన సర్పంచ్ లకు ఘనంగా సన్మానం.





అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 15: మెట్పల్లి మండలానికి చెందినఆత్మకూరు. మెట్లచిట్టాపూర్ గ్రామాలలో సర్పంచ్ పదవికి భారీ మెజారిటీతో గెలుపొందిన ఆత్మకూరు గ్రామంలో చిట్యాల రాజారాం,ఉప సర్పంచ్ కసడి తిరుపతి కి మరియు మెట్లచిట్టాపూర్ గ్రామంలో సుంకెట అరుణ – గంగాధర్ కి యాదాద్రి నృత్య కళానికేతన్ సేవ సంస్థ మరియు బీఅర్యస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా యాదాద్రి నృత్య కళానికేతన్ సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెన రఘుపతి ఆచారి మాట్లాడుతూ మెట్పల్లి మండలంలోని ప్రతీ గ్రామ సర్పంచ్ గ్రామంలో సేవరంగం లో ముందుండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు డాకురి వెంకటేష్,నాయకులు చౌట్పల్లి అంజయ్య,అనిల్ గౌడ్,రాజారపు రాజేష్ , లక్కం వినోద్,గంగారాజం, శివుడయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచ్లను సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి భీంపూర్ మండలంలోని గుబిడి మ్యకల ప్రవీణ్ మరియు ఇందర్ పల్లి సర్పంచ్ సర్పం సుజాత అదేవిధంగా తాంసి మండలంలోని యూనియన్ మాస్ ఆత్నంగూడ ఆత్రం సంజీవ్ సర్పంచ్ ఉప సర్పంచ్ గా కుమ్రా అజయ్ లకు సన్మానించారు అనంతరం గిరిగామ సర్పంచ్ మీరాబాయి ఉత్తం, సవర్గం సర్పంచ్ సక్కుబాయి భరత్, జామిడి సర్పంచ్ ఇరగోల్ల అశోక్, బండల్ నాగపూర్ ఉప సర్పంచ్ గా సోనూ గెలుపొందగ గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మరియు అదిలాబాద్ జిల్లా %దీ=హా% పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి జోగు రామన్న రెండవ విడత పంచాయతీ ఎన్నికల గోపుపొందిన పార్టీ సర్పంచులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దుతా...

### గ్రామ అభివృద్ధి కోసం నా జీవితాన్ని త్యాగం చేస్తా సర్పంచ్ అభ్యర్థి రావుల లావణ్య శ్రీనివాస్,



నిర్మల్ జిల్లా ముధోల్ డిసెంబర్ 15 అమృత్ తెలంగాణ ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామపంచాయతీలో లో ఇంటింటి ప్రచారం లో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రావుల లావణ్య శ్రీనివాస్, మాట్లాడుతూ,జిల్లాలో ఎక్కడ లేని విధంగా గ్రామ అభివృద్ధికి పాటుపడతానని పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు డ్రైనేజీలను నిర్మించడం జరుగుతుందని గత 5 సంవత్సరాల నుండి పేదలకు అన్నివేళ అండగా ఉ ంటున్నానని గ్రామంలో టెంపుల్ నిర్మాణానికి తన వంతు సాయం అందించడం జరిగిందని విద్యకు అధిక ప్రాధాన్యత అందిస్తానని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజల కష్టం నా కష్టం అనుకునే వ్యక్తినని మీయొక్క అమూల్యమైన ఓటును గ్రామ ప్రజలు (కత్తెర) గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నా గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అన్ని రకాల ప్రభుత్వ స్కీంలను అందిస్తానని గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతానని తెలిపారు

## వేములకుర్తి లో అయ్యప్ప పడిపూజ

### స్వామివారికి పంచామృత అభిషేకాలు

### భజన సంకీర్తనలు,వేటతుల్లి ఆట ఆడిన అయ్యప్పలు





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ డిసెంబర్ 15 జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో న్యావనంది వినోద్ కత్తిస్వామి,న్యావనంది నవిన్ ల స్వగృహంలో సోమవారం మెట్ పల్లి పటణ అయ్యప్ప స్వామిఅలయ అర్చకులు అశోక్ శర్మ ల కరకమములచే గణపతి ,సుబ్రహ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు ,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం,అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు. 18 మెట్లలకు ప్రత్యేక పుజలు చేసీ కర్పూరం వెలిగించారు. ఈకార్యక్రమంలో గురు స్వాములు ఎలిగేటీ రమేష్,అంకతి భరత్ కుమార్,బండారి మారుతి ,సౌడల సంజివ్,జిందం శ్రీనివాస్,అరె రమేష్,పుప్పాల రాజేష్,గడ్డం పురుషోతం,సోమ ప్రవిణ్ ,దేశేట్టీ రమేష్,బాజవేని వెంకటేష్,పత్తిపాక దామెధర్ అయ్యప్ప స్వామి దీక్ష పరులు,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 21 ఏళ్లకే సర్పంచిగా గెలిచి చరిత్ర సృష్టించిన శివాని.

కథలాపూర్ అమృత్ తెలంగాణ డిసెంబర్ 15: మండలంలో అతి చిన్న వయస్సున్న మహిళా సర్పంచ్ అభ్యర్థిగా తాండ్రియాల గ్రామానికి చెందిన జంగా శివాని చరిత్ర సృష్టించింది. ఇటీవల డిగ్రీ పూర్తి చేసిన శివాని, భర్త సహకారంతో ఐదుగురు అభ్యర్థులను ఓడించి సర్పంచ్గా ఎన్నికైంది. 21 ఏళ్లకే మేజర్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన శివాని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని తెలిపింది. ఆమె విజయం అందరిలోనూ ఆసక్తిని రేకెత్తించింది.



## బీఆర్ఎస్ సర్పంచులకు సన్మానం.



మల్లాపూర్ అమృత్ తెలంగాణ డిసెంబర్ 15: మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన చిట్యాల లక్ష్మణ్, ఎమ్మెల్యే కల్వకుంట సంజయ్ స్వగ్రామమైన రాఘవపేట గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన తోట శ్రీనివాస్ లను పలువురు నాయకులు పూలమాలలతో ఆదివారం శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లాపూర్ మండలంలో 99% బిసి, ఎస్సి, ఎస్టి నాయకులే సర్పంచులుగా గెలుపొందారని, ఇదే ఉత్సాహంతో రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో సత్తా చాటుతామని, ప్రజలందరూ ఆశీర్వదించి గెలిపించినందుకు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# ముగిసిన పంచాయతీ ఎన్నికల ప్రచారం



ముధోల్ :అమృత్ తెలంగాణ: మూడవ విడత ఎన్నికల ప్రచారానికి సోమవారం సాయంత్రంతో తెరపడింది. అయితే ప్రచారం పర్వం సోమవారం సాయంత్రం ముగియడంతో అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నరు. చివరి రోజు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు, ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఎన్నికలు 17వ తేదీన జరుగనున్న నేపథ్యంలో గెలుపు కోసం అభ్యర్థులు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. ఎన్నికలకు గడువు సమీపిస్తుండడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునుందుకు గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని సమాచారం. ఓటర్లపై అభ్యర్థులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. గెలిపే ద్యేయంగా అభ్యర్థులు పోటాపోటీ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా కుల సంఘాలకు, మహిళా సంఘాల సభ్యులకు ,యూత్ సభ్యులకు కలిసి ఒక్క సారి తమకు అవకాశం ఇచ్చి గెలిపించాలని ప్రాధాయపడుతున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో ప్రధానంగా యువతపై దృష్టి సారించారు . ఎలాగైనా పదవి దక్కించుకోవాలన్న ఆలోచనతో సర్పంచ్ అభ్యర్థులు ఎత్తుగడలేస్తున్నారు.మండలంలోని 19 గ్రామపంచాయితి లలో 2సర్పంచ్ స్థానాలు 53 వార్డులు ఏకగ్రీవం కాగ మండలంలో 17 సర్పంచ్, 113 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలకుఅధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

# నూతన సర్పంచిని సన్మానించిన మాజీ సర్పంచ్



చిన్నకోడూరు :అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన చిన్నకోడూరులో నూతనంగా సర్పంచ్ పదవికి ఎన్నికైన ఇట్టబోయిన శ్రీనివాసును మాజీ సర్పంచ్ కామెడీ ఉమేష్ చంద్ర ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో మీరు గ్రామానికి సేవ చేసినట్టుగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి తన వంతు సహకారాన్ని అందజేస్తామన్నారు. నాపై నమ్మకంతో నాకు అత్యధిక మెజార్టీ ఇచ్చి నన్ను గెలిపించిన అన్నా తమ్ముళ్లకు, అక్క చెల్లెళ్లకు పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ లు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు ఉన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి : మాజీ ఎమ్మెల్యే జూలకంటి



మిర్యాలగూడ:అమృత్ తెలంగాణ: ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. సోమవారం స్థానిక అమరవీరుల భవనంలో బోట్యా నాయక్ తండలో సీపీఐ(ఎం) మద్దతుతో బిఆర్ఎస్ సర్పంచ్ బానోతు సాగర్ నాయక్, సీపీఐ(ఎం) ఉప సర్పంచ్ శ్రీను నాయక్ తో పాటు వార్డు సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వాటిని గుర్తించి పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. చెత్తాచెదారం లేకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి మండలంలోని తండాను ఆదర్శ గ్రామపంచాతీగా తీర్చిదిద్దాలని సూచించారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పిలుట్ల సైదులు,

బాలాజీ నాయక్, వాడు సభ్యులు బనావత శ్యామ్ బనావతు చీలికి ధరావతు రాంజీ, ధరావత్ సంతోష్ నాయక్ టీజీఎస్ అధ్యక్షులు ధరావత్ రవీందర్, నాయకులు గోవేటి సత్యనారాయణ బానోతు హుస్సేన్, సైదిరెడ్డి రాముడు నవీన్ రాజేందర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి: ఎమ్మెల్యే బీఎల్ఆర్




మిర్యాలగూడ:అమృత్ తెలంగాణ: గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచులను సోమవారం తన క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీని ఆదరించి మిమ్ములను సర్పంచులుగా గెలిపించాలని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ప్రధానంగా గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడంతోపాటు అన్ని రంగాలలో గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తారని చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం రాజకీయ అతీతంగా గ్రామస్తులు సహకరించాలని కోరారు.

# బ్లాక్ లింగరీలో శర్మా గాళ్ దుమారం




నేహా శర్మ పరిచయం అవసరం లేదు. రామ్ చరణ్ చిరుత చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ ఆ తర్వాత తెలుగులో నటించలేదు. మొదటి సినిమాతోనే రామ్ చరణ్ తో ప్రేమలో పడిందని అందువల్ల తనకు తిరిగి ఇక్కడ అవకాశాలు రాలేదని కూడా అప్పట్లో ప్రచారమైంది. ఇటీవల తానాజీ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించింది నేహాశర్మ. ఆ తర్వాత వరుసగా భారీ చిత్రాలకు కమిటైంది. అంతకుమించి వరుస ఫోటోషూట్లతో అభిమానులను కట్టి పడేస్తోంది. తాజాగా నేహాశర్మ ఇన్నర్ అందాల కవ్వింపు హాట్ టాపిక్ గా మారింది. బ్లాక్ బాడీకాన్ కటౌట్ డ్రెస్ లో నడుము అందాలను ప్రదర్శిస్తుంటే యూత్ గుండెల్లో గుబులు రేగుతోంది. నేహా టూ హాట్ గా కనిపిస్తోంది. క్రూక్- క్యా సూపర్ కూల్ హై హమ్- యమ్లా పగ్లా దీవానా 2- తాన్హాజీ సహా మరిన్ని హిందీ చిత్రాలలో నటించిన అందాల సుందరి నేహా శర్మ కు హాటెస్ట్ గాళ్ గా ఉన్న గుర్తింపు పెద్ద ప్లస్. ఈ గుర్తింపే అవకాశాలు తెస్తోంది. 34 ఏళ్ల ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. దాదాపు 14.8 మిలియన్ల మంది అనుచరులకు నిరంతర ఫోటోషూట్లతో ట్రీటిస్తోంది. టూపీస్ దుస్తులతో దుమారం రేపడం.. మినీ టాప్ లు.. బాడీ-హగ్గింగ్ స్కర్ట్ లతో ఊరించడం.. బికినీలతో హీటెక్కించడం నేహాకు కొత్తేమీ కాదు. అందమైన నెక్ లైన్ పుష్కలమైన స్కర్ట్ లో టోన్డ్ మిడ్ రిఫ్ ను ఆవిష్కరిస్తుంది.

శర్మ సిస్టర్స్ సందడే వేరు!

శర్మ సిస్టర్స్ ని విడి విడిగా చూడడం చాలా అరుదు. జిమ్ కి వెళ్లినా .. పబ్ కి వెళ్లినా .. మార్కెట్ కి వెళ్లినా లేదా ఇంట్లో సరదాగా సమయాన్ని గడిపినా.. ఒకరితో ఒకరు కలిసి ఎంతో ఫన్ ని క్రియేట్ చేస్తుంటారు. తన సోదరి నేహాశర్మతో కలిసి ఐషా శర్మ నిరంతర ఫోటోషూట్ల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు.నేహా ఫిట్నెస్ ఫ్రీక్. నిరంతరం తన సోదరితో జిమ్ కి వెళుతుంది. అభిమానులందరినీ ప్రేరేపిస్తుంది. ఓవైపు సినిమాల్లో వెబ్ సిరీస్ లలో నటిస్తూనే సిస్టర్స్ ఓటీటీలోనూ ప్రయోగాలు చేస్తున్నారు.

# నడుము నాభి అందాలు చూపిస్తూ రెచ్చగొడుతోంది



బాలకృష్ణ రూలర్ సినిమాతో పాటు పలు తెలుగు మరియు ఇతర భాష చిత్రాల్లో నటించిన ముద్దుగుమ్మ వేదిక ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇలా సందడి చేస్తోంది. సినిమాల్లో ఆఫర్స్ తక్కువ వస్తున్న కూడా సోషల్ మీడియా ద్వారా ఈ ముద్దుగుమ్మ తన అందాల ఆరబోతతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలా నడుము నాభి అందాలని చూపిస్తూ కుర్రకారుకు మతి పోగొట్టే విధంగా ముద్దుగుమ్మ వేదిక ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ వాటి వల్ల ఎంత వరకు ప్రయోజనం ఉంటుందో అనేది క్లారిటీ లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఈమె రెగ్యులర్ గా నాభి నడుము అందాలను చూపించడంతో కుర్రకారు మతి పోగొడుతోంది. అందమైన వేదిక ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయినా ఇప్పటికి కూడా కొత్త హీరోయిన్ మాదిరిగా నాజూకు అందాలతో నడుము అందాలతో కుర్ర కారు మతి పోగొట్టుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టాలీవుడ్ యంగ్ హీరోలు కాస్త ఈమె వైపు చూస్తే బాగుంటుందని.. తప్పకుండా యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా ఈమె మారే అవకాశం ఉంటుంది అంటూ నేటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. బాలకృష్ణ తో సినిమా చేసిన తర్వాత తెలుగులో కొన్ని ఆఫర్స్ వచ్చినా కూడా సున్నితంగా తిరస్కరించిందట ఈ అమ్మడు స్టార్ హీరోలకు జోడిగా నటించేందుకు ఆశపడుతోంది. ఇలాంటి అందాల ఆరబోత చేస్తే ఇప్పుడు కాకుండా మరి కొన్నాళ్లకైనా తప్పకుండా యంగ్ స్టార్ హీరోలకు ఈమె వాంటెడ్ హీరోయిన్ గా నిలుస్తుందేమో చూడాలి.


# ఎంతకాలానికి పెళ్లి.. పిల్లల గురించి క్లారిటీగా మాట్లాడింది




గ్లామర్ ప్రపంచంలో హీరోయిన్ల ఆయుష్షు చాలా తక్కువగా చెబుతుంటారు. అయితే.. అలాంటి లెక్కల్ని తప్పుగా తేల్చేసిన బ్యూటీలు ఈ మధ్యన ఎక్కువ అవుతున్నారు. ఇండస్ట్రీకి వచ్చి.. ఒక వెలుగు వెలిగి.. అంతలోనే కనిపించకుండాపోయిన భామలకు భిన్నంగా ఏళ్లకు ఏళ్లు కంటిన్యూ అవుతున్న వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. అప్పుడు ఇప్పుడు మిల్కీ బ్యూటీ అన్నంతనే గుర్తుకు వచ్చే తమన్నా భాటియా.. పదమూడేళ్ల చిరు ప్రాయం నుంచే సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు ఆమె వయసు 32 ఏళ్లపైనే. గ్లామర్ ప్రపంచంలో ఇంతకాలం కంటిన్యూ అవుతున్న అతి కొద్ది బ్యూటీల్లో తమన్నా ఒకరు. మిగిలిన హీరోయిన్ల మాదిరి గాసిప్స్ తన మీద రాకుండా ఆమె జాగ్రత్తలు తీసుకుంటుందని చెబుతారు. థర్టీకి దగ్గరకు వచ్చేసరికి హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకొని.. కాస్తంత గ్యాప్ ఇచ్చి సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయటం ఈ మధ్యన చూస్తున్నాం. కానీ.. తమన్నా మాత్రం పెళ్లి ముచ్చటే తీసుకురాదు. అలాంటి ఆమె తాజాగా తన తీరుకు భిన్నమైన మాటల్ని చెప్పుకొచ్చింది. తాను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పింది. పెళ్లికి సంబంధించిన ప్రస్తావనతో ఆపని ఆమె.. పిల్లల్ని కనాలనికూడా అనుకుంటున్నట్లు చెప్పి ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే.. పెళ్లి.. పిల్లల విషయాల్ని మాట్లాడేందుకు మక్కువ చూపని ఆమె.. ఇప్పుడు అందుకు భిన్నంగా ఒక్కసారిగా పెళ్లి.. పిల్లల్ని కనే విషయాన్ని తేల్చి చెప్పిన వైనం చూస్తే.. పెళ్లికి సంబంధించిన శుభవార్త త్వరలో షేర్ చేసుకోనుందా? అన్న సందేహం కలుగక మానదు.




# ఫ్రీజర్ లోంచి బయటపడి బతికిపోయింది....!



కోల్డ్ స్టోరేజ్ గొడౌన్ (ఫ్రీజర్) లో లాక్ అయిపోయిన ఒక అందమైన అమ్మాయి బతుకు పోరాటం నేపథ్యంలో 'మిలీ' అనే ఇంట్రెస్టింగ్ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. నిజఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమిదని మేకర్స్ చెబుతున్నారు. చలికి గడ్డకట్టిపోయే సన్నివేశంలో జాన్వీ కపూర్ ఎలాంటి పోరాటం సాగిస్తోందో ఇంతకుముందే ట్రైలర్ లో వీక్షించాం. గగుర్పొడిచే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో మిలీ ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టించింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com